# పరిశుద్ధాత్మలో బాప్తిస్మం



ఆశిష్ రాయిచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే

ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ & ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ సింది.
మొదటి ఎడిషన్ ముద్రించబడింది: నవంబర్ 2018
తెలుగు అనువాదం - డిజిటల్ విడుదల జనవరి 2021

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block, Kalyan
Nagar, Bangalore 560 043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: apcwo.org

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.

Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.
Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం

మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం" అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా
ఆల్ పీపుల్స్ చర్చ్ నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# పరిశుద్ధాత్మలో

# బాప్తిస్మం

# విషయసూచిక


ఉపోద్ఘాతం ........ 1

1. ఆయన పరిశుద్ధాత్మతో మీకు బాప్తిస్మమిస్తాడు ........ 2
2. అపొ.కా. గ్రంథంలోని వివరాలు ........ 5
3. సాధారణ ప్రశ్నలు ........ 14
4. పొందడానికి సూచనలు, ప్రార్థన ........ 21
5. నింపుదల, అభిషేకం, ఆత్మలో నడవడం ........ 26

# ఉపోద్ఘాతం

ఈ పుస్తకం మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందడానికి, అనుభవించడానికి ఉద్దేశించబడింది. మీ విశ్వాసం కట్టడంలో సహాయపడడానికి, ఈ అంశంపై మీకు ఉండే ప్రశ్నలపై స్పష్టతనివ్వడానికి మనం ఈ అంశంపై క్షుణ్ణంగా అధ్యయనం చేస్తాం. మీరు దీనిలోని విషయాలను జాగ్రతగా పరిశీలిస్తుండగా, ప్రార్ధనలో విశ్వాసపుటడుగు వేసినప్పుడు, మీరు కూడా  పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందుతారు.

యేసు క్రీస్తుకు సాక్షులుగా ఉండడానికి శక్తిని పొందడమే పరిశుద్ధాత్మ బాప్తిస్మం యొక్క ఉద్దేశం. మనం శక్తివంతమైన సాక్షులుగా ఉండాలి. ఈ శక్తి ప్రతి విశ్వాసిద్వారా స్వస్థతను, విడుదలను, అద్భుతాలను, సూచకక్రియలను, ఆశ్చర్య కార్యాలను విడుదల చేస్తుంది. ఈ పుస్తకం మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందడానికి సహాయపడుతుంది, తద్వారా మీరు కూడా ప్రభువైన యేసుకు శక్తివంతమైన సాక్షులుగా ఉండవచ్చు. ఇది ఒక ఉత్తేజకరమైన ప్రయాణానికి ఆరంభం.

మీరు "భాషలు మాట్లాడడంలోని అద్భుత ప్రయోజనాలు", "ఆత్మవరాలు" అనే మరో రెండు అనుబంధ పుస్తకాలు పరిశుద్ధాత్ముని పని మరియు పరిచర్యను గురించిన సత్యాలను తెలుసుకోవడంలో సహాయం కోసం చదవాలని మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాం. ఇవి రెండూ ఆల్ పీపుల్ చర్చ్ నుండి ఉచితంగా పొందడానికి అందుబాటులో వున్నాయి.

13వ ఏట ప్రవేశించక ముందే దేవుడు దయతో నా జీవితాన్ని ముట్టి ప్రభువైన యేసుక్రీస్తుని నా రక్షకునిగా తెలుసుకోడంలోకి నడిపించాడు. ఆ తర్వాతి సంవత్సరంలో నేను పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొంది ఇతర భాషల్లో మాట్లాడడం మొదలుపెట్టి, ఇక అప్పటినుండి మాట్లాడుతూనే వున్నాను. నేను నా స్నేహితులు యవనస్థులుగా ఉన్నప్పుడే, నేను వాళ్ళతో ప్రభువైన యేసును గురించీ పరిశుద్ధాత్మలో బాప్తిస్మం గురించీ మాట్లాడడం మొదలుపెట్టాను. వాళ్ళలో చాలామంది రక్షింపబడి, పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందారు. అప్పటినుండి, చాలామంది పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందడం చూసేన ఆనందం నాకు కలిగింది. మీరూ అదే చేయవచ్చు. పరిశుద్ధాత్మలో బాప్తిస్మం గురించి ఇతర విశ్వాసులతో పంచుకోడానికి మీరు ఈ పుస్తకాన్ని వాడవచ్చు. ఆవిధంగా వాళ్ళని ఈ అద్భుతమైన శక్తిని పొందుకునేందుకు నడిపించవచ్చు. తద్వారా వాళ్ళు యేసుక్రీస్తుకు మంచి సాక్షులుగా ఉండగలరు.

# 1. యన పరిశుద్ధాత్మతో మీకు బాప్తిస్మమిస్తాడు

బాప్తిస్మమిచ్చె యోహాను యేసు పరిచర్యని పరిచయం చేసినప్పుడు, ప్రభువైన యేసు ప్రజలకు పరిశుద్ధాత్మతోను అగ్నితోను బాప్తిస్మమిస్తాడని ప్రకటించాడు.

మత్తయి 3:11-12
11 మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చు చున్నాను. అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు. ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను. ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును.
12 ఆయన చేట ఆయన చేతిలో ఉన్నది. ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రము చేసి గోధుమలను కొట్టులో పోసి, ఆరని అగ్నితో పొట్టును కాల్చివేయునని వారితో చెప్పెను.

పరిశుద్ధాత్మతో అనే పదంలో "తో" అనేదాన్ని గ్రీకు భాషలో "ఎన్" అని అంటారు. అది ఒక ప్రధమా విభక్తి, దాన్ని "లో", "బట్టి", "యొక్క", "కోసం" తదితర రీతుల్లో తర్జుమా చేయవచ్చు. కాబట్టి మనం "పరిశుద్ధాత్మలో బాప్తిస్మం", "పరిశుద్ధాత్మతో బాప్తిస్మం" అనే పదసముదాయాన్ని పర్యాయ పదాలుగా వాడతాం.

ప్రభువైన యేసు పరిశుద్ధాత్మతోను అగ్నితోను బాప్తిస్మమిస్తాడని బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించాడు. "అగ్ని" యోహాను వివరించినట్టుగా "పొట్టుని కాల్చివేస్తుంది." పొట్టు అనేది దుష్టత్వాన్ని (కీర్తన 1:4; కీర్తన 35:5), శరీర సంబంధమైన దాన్ని (యిర్మియా 23:28) వర్ణించడానికి వాడబడింది. విశ్వాసి జీవితంలో, అగ్ని పొట్టుని కాల్చేస్తుంది, దేవునికి చెందనిదాన్ని, ఏది దుష్టత్వమో దాన్ని కాల్చేస్తుంది. బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పినది భక్తిహీనుల చివరి, నిత్యమైన తీర్పునికూడా సూచిస్తుంది (ప్రకటన 20:10,15). కాబట్టి "అగ్ని" రెంటినీ అంటే విశ్వాసి జీవితంలో పరిశుద్ధపరచడాన్ని, అలాగే భక్తిహీనుల నిత్యమైన తీర్పుని సూచిస్తుంది.

ఇప్పుడు, పరిశుద్ధాత్మలో బాప్తిస్మం గురించి చూస్తే, ప్రభువైన యేసు భూమిమీద తన సేవను పరిశుద్ధాత్మ శక్తి ద్వారా చేశాడని మనకి తెలుసు (లూకా 4:14,18-19; మత్తయి 12:28; అపొ.కా 10:38).

ఆయన పరిశుద్ధాత్మను గురించి కూడా బోధించాడు. ఆయన చేసిన పనుల్ని విశ్వాసులు కూడా చేసేలా బలపర్చడానికి “తండ్రి యొక్క వాగ్దానాన్ని” పంపుతానని భరోసా ఇచ్చాడు (యోహాను 14:12; 26; 15:26; 16:7-13). అయితే, భూమి మీద తన పరిచర్యలో ఆయన ఎవరికీ పరిశుద్ధాత్మతో బాప్తిస్మమివ్వడం మనం చూడలేదు.
తన పునరుత్థానం తర్వాత, శిష్యుల్ని కలిసి పరిశుద్ధాత్మను పొందమని వారిమీద ఊదాడు.

యోహాను 20:21-22

21 అప్పుడు యేసు మరల - మీకు సమాధానము కలుగును గాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను.

22 ఆయన ఈ మాట చెప్పి వారి మీద ఊది -పరిశుద్ధాత్మను పొందుడి.

ఈ సమయంలోనే శిష్యులు తిరిగి జన్మించారు. మేము ఇలా ఎందుకు చెప్తున్నామంటే దేవుడు మనిషిలోకి ఊదినప్పుడు తన జీవాన్ని, తనలోనిదాన్ని అతనికి ఇచ్చాడు (ఆది 2:7). కాబట్టి అప్పుడే వాళ్ళు ఆత్మలో జన్మించారు. వాళ్ళ ఆత్మలు జీవాన్ని పొందాయి, వాళ్ళు నూతన జనాంగమయ్యారు.

ప్రభువైన యేసు తనని తండ్రి పంపినట్టుగానే తన శిష్యులను వెళ్ళమని ఆజ్ఞాపించినా, వాళ్ళు తిరిగి జన్మించినా, పైనుంచి శక్తిని పొందడానికి పరిశుద్ధాత్మతో బాప్తిస్మం కోసం యేరూషలేములోనే వేచి వుండమని ఆజ్ఞాపించాడు.

లూకా 24:48-49

48 ఈ సంగతులకు మీరే సాక్షులు.

49 ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను. మీరు పై నుండి శక్తిపొందు వరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను.

అపొ.కా. 1:4-5,8

4 ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను -మీరు యెరూషలేము నుండి వెళ్లక, నా వలన వినిన తండ్రియొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి.

5 యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను.

8 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.

“బాప్తిస్మం” అంటే  మునగడం, ముంచడం, మునిగిపోవడం, పొంగిపొర్లడం అని అర్థం. దీనిలో పూర్తిగా కప్పబడడం, చుట్టుముట్టబడడం, మునిగిపోవడం అనే ఆలోచన ఉంది.

పరిశుద్ధాత్మతో బాప్తిస్మం వుద్దేశం ఏంటంటే, విశ్వాసులకు దేవుని శక్తిని ఇవ్వడం (ధరింపచేయడం), తద్వారా వాళ్ళు భూదిగంతాల వరకు యేసు కోసం సాక్షులుగా ఉంటారు.

# 2. అపొ.కా. గ్రంథంలోని వివరాలు

ఇప్పుడు మనం పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందిన వ్యక్తులు లేదా సమూహాలు గురించి అపొ.కా.లో నమోదు చేయబడిన ఐదు ఉదాహరణలను సవివరంగా సమీక్షిద్దాం. ఇంకా చాలా ఉండి ఉండవచ్చని మనకి తెలుసు, కాని ఇవి మన అభ్యాసం, ఉపదేశం కోసం ప్రత్యేకంగా నమోదు చేయబడ్డాయి. పరిశుద్ధాత్ముడు మన కోసం ఏం రాయించాడో చూసి వాటినుంచి లోతైన విషయాలను తెలుసుకుందాం.

## పెంతెకొస్తు దినము

అపొ.కా. 2:1-4

1 పెంతెకొస్తు పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూడియుండిరి.

2 అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను.

3 మరియు అగ్నిజ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ

4 అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

పెంతుకొస్తు దినాన 120 మంది పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందినప్పుడు అసాధారణమైన సంఘటనలు జరిగాయి—ఆకాశం నుంచి బలమైన గాలివీచింది, అగ్నినాలుకలు వారిమీదకి దిగివచ్చాయి, వాళ్ళంతా ఇతర భాషల్లో మాట్లాడారు.

ఇక్కడ మరికొన్ని విషయాలు గమనించాలి:

- వాళ్ళు పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందినప్పుడు (అపొ.కా. 1:5) వాళ్ళందరూ పరిశుద్ధాత్మతో నింపబడ్డారు కూడా (అపొ.కా 2:4). వాళ్ళు పరిశుద్ధాత్మను ధరించారు, అలాగే నింపబడ్డారు.
- వాళ్ళు ఇతర భాషల్లో మాట్లాడినట్టు గమనించాలి, అంటే అవి వాళ్ళ సొంత స్వరాలు వాళ్ళ సొంత స్వరపేటికల ద్వారానే వచ్చాయి. పరిశుద్ధాత్ముడు కాదు, వాళ్లే మాట్లాడారు. కేవలం భాష మాత్రమే వాళ్ళకి పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడింది.

అది కోతకాల పండుగ. ప్రథమఫలాల పండుగ అయిన యాభై రోజుల తర్వాత పెంతుకొస్తు పండుగ వస్తుంది. ఈ పండుగలు జరుపుకోడానికి వచ్చిన ప్రజలతో యెరూషలేము నిండిపోయింది. మేడగదిలో జరిగినదాన్ని విన్న జనసమూహం వివిధరకాలుగా స్పందించారు. కొంతమంది పూర్తి గందరగోళానికి లోనయ్యారు. కొంతమంది ఆశ్చర్యపడ్డారు. మరికొంతమంది కలవరపడ్డారు. ఇతరులు హేళనచేసి ఈ శిష్యులు మద్యంతో నిండి వున్నారని అన్నారు.

అపొ.కా. 2:14-18

14 అయితే పేతురు ఆ పదునొకరితో కూడ లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను -యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా, యిది మీకు తెలియుగాక, చెవియొగ్గి నా మాటలు వినుడి.

15 మీరు ఊహించునట్లు వీరు మత్తులు కారు, ప్రొద్దుబొడిచి జామయిన కాలేదు.

16 యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా

17 -అంత్యదినముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు. మీ యౌవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు.

18 ఆ దినములలో నా దాసుల మీదను నా దాసురాండ్ర మీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు.

అపోస్తలుడైన పేతురు పరిశుద్ధాత్ముని ప్రేరణలో పాత నిబంధనలోని యోవేలు ప్రవక్త రాసినదాన్ని చెప్పి (యోవేలు 2:28-32), అక్కడ జరిగింది ఆ ప్రవచన నెరవేర్పునని వివరించాడు.

మరోప్రక్క గమనించవలసింది ఏంటంటే, యోవేలు ప్రవక్త పరిశుద్ధాత్మ కుమ్మరింపుతోబాటు ప్రవచనం, కలలు దర్శనాలు ఉంటాయని ముందుగానే చెప్పాడు. పెంతుకొస్తు దినాన వీటిల్లో ఏవీ జరగలేదు. వాటి బదులు శబ్దం, అగ్ని, నాలుకలు అక్కడ కనబడ్డాయి. అయితే పరిశుద్ధాత్ముడు "చెప్పబడిన సంగతి ఇదే" (అపొ.కా. 2:16) అని పేతురు ద్వారా సెలవిచ్చాడు! ఇక్కడ పాఠం ఏంటంటే పరిశుద్ధాత్ముడు కదలినప్పుడు, ప్రత్యక్షత అన్నిసార్లూ ఒకేలా ఉండకపోవచ్చు. కాని అది ఆత్మ కుమ్మరింపుగానే పిలువబడింది, ఎందుకంటే అదే పరిశుద్ధాత్ముడు అక్కడ పనిచేస్తున్నాడు!

ఆ దినాన పేతురు ప్రసంగం చేసిన తర్వాత మూడువేలమంది రక్షించబడ్డారు. అభిషేకించబడి ప్రసంగించినప్పుడు ఆ విధమైన గొప్ప ఆత్మల పంటకోసం ఆశించవచ్చు! ఇది మళ్ళీ మళ్ళీ జరగొచ్చు!

అపొ.కా. 2:38-39

38 పేతురు -మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.

39 ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికి, అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను.

మరుమనస్సు పొందమని తాను ఇచ్చిన పిలుపులో భాగంగా, పేతురు అ జనసమూహానికి వాళ్ళ పాపాలు క్షమించబడడమే కాదుగాని వాళ్ళు “పరిశుద్ధత్మ వరాన్ని” పొందుకోవచ్చని తెలిపాడు. ఆ 120 మంది  అప్పుడే వరంగా పొందినదాన్ని వాళ్ళు కూడా పొందవచ్చు. పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనేది మనకు ఒక బహుమానంగా ఇవ్వబడింది. మనం చేయవలసినదంతా కేవలం విశ్వాసంతో దానిని పొందుకోవడమే. మనం పరిశుద్ధాత్మ వరాన్ని సంపాదించలేం.

పేతురు పేర్కొన్న మరో ముఖ్యమైన సత్యం ఏంటంటే, ఈ “వాగ్దానం” లేదా ఈ సందేశం మీ పిల్లలకు (తరతరాలకు), దూరంగా వున్నవాళ్ళందరికీ (ఆయా దేశాల్లో), దేవుడు పిలిచిన ప్రజలందరికీ (అన్నికాలాల్లో) వర్తిస్తుంది.

పేతురు  ఈ వాగ్దానం ప్రభువైన దేవుడు పిలిచే వాళ్లందరి కోసమని చెప్పాడు. దేవుడు మనుషుల్ని ఈ రోజుకీ పిలుస్తున్నందుచేత, అపో.కా 2:38లో చెప్పబడిన పరిశుద్ధాత్ముని వరం, రక్షణ యొక్క “వాగ్దానం” ఈ రోజుకీ మనకు అందుబాటులోనే ఉంది. పరిశుద్ధాత్ముని కుమ్మరింపు లేదా పరిశుద్ధాత్మునిలో బాప్తిస్మం సంఘపు యుగంలో ఉన్న విశ్వాసులందరికీ అందుబాటులో వుంది.

## సమరయలోని విశ్వాసులు

అపో.కా. 8లో, విశ్వాసులు శ్రమల వలన యెరూషలేములో నుండి చుట్టుపక్కల వున్న గ్రామాల్లోకి, పట్టణాల్లోకి, నగరాల్లోకి చెదిరిపోయారు. యెరుషలేములోని సంఘంలో వున్న ఫిలిప్పు, సమరయ నగరానికి వెళ్ళి వాళ్ళకి క్రీస్తుని ప్రకటించాడు. మాంత్రికవిద్య ద్వారా అనేకమంది ప్రజలను నియంత్రించిన సీమోను అనే వానితో సహా చాలామంది ప్రభువైన యేసుని నమ్మారు. ఈ కొత్త విశ్వాసులు నీటిలో బాప్తిస్మం పొందారు.

అపో.కా. 8:12-19

12 అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసు క్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించు చుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి.
13 అప్పుడు సీమోను కూడ నమ్మి బాప్తిస్మము పొంది ఫిలిప్పును ఎడబాయకుండి, సూచక క్రియలను గొప్ప అద్భుతములును జరుగుట చూచి విభ్రాంతి నొందెను.

14 సమరయ వారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును యోహానును వారియొద్ధకు పంపిరి.
15 వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారి కొరకు ప్రార్ధన చేసిరి.
16 అంతకు ముందు వారిలో ఎవని మీదను ఆయన దిగియుండలేదు, వారు ప్రభువైన యేసు నామమును బాప్తిస్మము మాత్రము పొందియుండిరి.
17 అప్పుడు పేతురు యోహానును వారి మీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి.
18 అపొస్తలులు చేతులుంచుట వలన పరిశుద్ధాత్మ అనుగ్రహింప బడెనని సీమోను చూచి
19 వారి యెదుట ద్రవ్యము పెట్టి -నేనెవని మీద చేతులుంచుదునో వాడు పరిశుద్ధాత్మను పొందునట్లు ఈ అధికారము నాకియ్యుడని అడిగెను.

సమరయలోని ప్రజలు ప్రభువైన యేసు క్రీస్తుని నమ్మారని తెలుసుకున్నప్పుడు యెరుషలేములోని అపోస్తలులు చేసింది ఆసక్తికరమైంది. పేతురు, యోహానులు వాళ్ళు పరిశుద్ధాత్మను పొందుకొనేలా ప్రత్యేకంగా ప్రార్ధించడం కోసం వచ్చారు.

ఆది సంఘంలో కొత్త విశ్వాసులు పరిశుద్ధాత్మను పొందుకొనేలా (పరిశుద్ధాత్మలో బాప్తిస్మం) ప్రార్ధించడం "సాధారణ పద్ధతి" అయినట్టు అర్ధం చేసుకోవడం సబబే. సమరయలోని ఈ నూతన విశ్వాసుల కోసం ప్రార్ధించినప్పుడు సహజాతీతమైనదేదో జరిగినట్టు మనం అర్ధం చేసుకోవచ్చు, ఎందుకంటే సహజాతీతమైన దాని చీకటి కోణంలో పాలుపుచ్చుకున్న సీమోను ఇప్పుడు అదే శక్తిని కొనడానికి వాళ్ళకి డబ్బు ఇవ్వజూపాడు. లేఖనభాగంలో చెప్పబడకపోయినా, పూర్వం నమోదు చేయబడిన పెంతెకొస్తు దినపు సంఘటనను ఆధారం చేసుకొని, సమరయలోని విశ్వాసులు పరిశుద్ధాత్మ వరాన్ని పొందినప్పుడు వాళ్ళు కూడా అన్యభాషల్లో మాట్లాడడం మొదలుపెట్టి ఉంటారని మనం అర్ధం చేసుకోవడంలో తప్పులేదు. ఈ సహజాతీత పరిణామమే మునుపు గారడీలు చేసిన సీమోనుని దిగ్భ్రాంతికి గురిచేసింది.

## అపోస్తలుడైన పౌలుగా మారిన సౌలు

ఎవరైతే పరిశుద్ధాత్మను పొందుకోవాలనే ప్రార్ధన చేయబడిందో ఆ గొప్పవాడైన అపోస్తలుడైన పౌలుగా మారిన సౌలు గురించి  అపొ.కా. గ్రంథంలో నమోదు చేయబడిన ఈ సంఘటన. సౌలు దమస్కు వెళ్ళే మార్గంలో ఉండగా ప్రభువైన యేసు క్రీస్తు బలమైన దర్శనం కలిగింది. అతను గుడ్డివాడై, మూడు రోజులు అలానే ఉపవాసముండి, ప్రార్ధిస్తూ ప్రభువైన యేసు క్రీస్తు కోసం వేచి వున్నాడు. ప్రభువైన యేసు అననీయ అనే శిష్యుడిని సౌలు వద్దకు వెళ్ళి అతను చూపుపొందడం కోసం ప్రార్ధించమని చెప్పాడు.

అపొ.కా. 9:10-18
10 దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. ప్రభువు దర్శనమందు -అననీయా, అని అతనిని పిలువగా అతడు -
ప్రభువా, యిదిగో నేనున్నాననెను.
11 అందుకు ప్రభువు -నీవు లేచి, తిన్ననిదనబడిన వీధికి వెళ్లి, యూదా అనువాని యింట తార్సువాడైన సౌలు అనువాని
కొరకు విచారించుము. ఇదిగో అతడు ప్రార్థన చేయుచున్నాడు.
12 అతడు అననీయ అనునొక మనుష్యుడు లోపలికి వచ్చి, తాను దృష్టిపొందునట్లు తలమీద చేతులుంచుట
చూచియున్నాడని చెప్పెను.
13 అందుకు అననీయ -ప్రభువా, యీ మనుష్యుడు యెరూషలేములో నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసియున్నాడని అతని
గూర్చి అనేకుల వలన వింటిని.
14 ఇక్కడను నీ నామమును బట్టి ప్రార్థనచేయు వారినందరిని బంధించుటకు అతడు ప్రధాన యాజకుల వలన అధికారము
పొందియున్నాడని ఉత్తరమిచ్చెను.
15 అందుకు ప్రభువు -నీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము
భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు.
16 ఇతడు నా నామము కొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదునని అతనితో చెప్పెను.
17 అననీయ వెళ్లి ఆ యింట ప్రవేశించి, అతని మీద చేతులుంచి -సౌలా, సహోదరుడా, నీవు వచ్చిన మార్గములో నీకు
కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టిపొంది, పరిశుద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని చెప్పెను.
18 అప్పుడే అతని కన్నుల నుండి పొరలవంటివి రాలగా దృష్టికలిగి, లేచి బాప్తిస్మము పొందెను. తరువాత ఆహారము
పుచ్చుకొని బలపడెను.

అననీయ ముందు కొంత సంశయించిన తర్వాత వెళ్ళి, సౌలు చూపు పొందడం కోసమే కాక పరిశుద్ధాత్మతో నింపబడాలని కూడా ప్రార్థించాడు. సౌలు యేసు క్రీస్తులో విశ్వాసముంచి, ప్రభువులో మూడు రోజుల వయసులో వున్నవాడు. ప్రభువు అననీయకు చెప్పిన దానినుంచి, అతని జీవితానికి గొప్ప పిలుపు వున్నట్టు చూడవచ్చు. అయినప్పటికీ, అతను పరిశుద్ధాత్మను పొందడం కోసం ప్రార్థించబడ వలసి వచ్చింది. ఇది ఆది సంఘంలో కొత్త విశ్వాసులు పరిశుద్ధాత్మను పొందడం కోసం ప్రార్థించడం సాధారణమైన విషయమనే మన అవగాహనకు ఊతమిస్తుంది.

అపొ.కా 9లో సౌలు భాషల్లో మాట్లాడడం లేదా అసాధారణమైనదేదీ జరిగినట్టు ప్రత్యేకంగా పేర్కొనక పోయినా, సౌలు (తర్వాత పౌలు) భాషల్లో విస్తరంగా మాట్లాడినట్టు మనకి తెలుసు. అతను కొరింథీయులకు "నేను మీ అందరికంటే ఎక్కువగా భాషల్లో మాటలాడుచున్నాను; అందుకు దేవుని స్తుతించెదను" అని రాశాడు. పౌలు ఆత్మ వరములన్నిటినీ కనుపరచినట్టు, వీటిగురించి

ఇతర విశ్వాసులకు బోధించినట్టు మనకి తెలుసు, ఎందుకంటే 1కొరింధీ 12-14 అధ్యాయాలు రాసింది అతడే.

## కొర్నేలీ, అతని ఇంటివారు

అపొ.కా. గ్రంథంలో పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినట్టు నమోదైన మరొక సందర్భం కొర్నేలీ, అతని ఇంటివారు. అపోస్తలుడైన పేతురు కొర్నేలీని కలవమని దేవునిచేత ఆదేశించబడ్డాడు. అతను అక్కడ యేసు క్రీస్తు గురించి బోధించాడు. అన్యులకు సువార్త ప్రకటించడం ఇదే మొదటిసారి. పేతురు వాళ్లకి క్రీస్తుని ప్రకటించగా, వారు ఆ సందేశాన్ని నమ్మారు. దేవుడు తన ఆత్మను వారిపై కుమ్మరించాడు. ఆ వెంటనే వారు భాషలలో మాట్లాడి దేవుని మహిమపరిచారు.

అపొ.కా. 10:44-48

44 పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్న వారందరి మీదికి పరిశుద్ధాత్మ దిగెను.

45 సున్నతి పొందిన వారిలో పేతురుతో కూడ వచ్చిన విశ్వాసులందరు,

46 పరిశుద్ధాత్మ వరము అన్యజనుల మీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతి నొందిరి. ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘనపరచుచుండగా వినిరి.

47 అందుకు పేతురు -మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్లకు ఆటంకము చేయగలడా అని చెప్పి

48 యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను. తరువాత కొన్ని దినములు తమయొద్ద ఉండుమని వారతని వేడుకొనిరి.

పేతురు యెరుషలేముకు తిరిగి వచ్చినప్పుడు, కొర్నేలీ ఇంటిలో జరిగినదానిని వివరించాడు. ఇది పెంతుకొస్తు పండుగ రోజున 120 మంది శిష్యులు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినటు వంటిదేనని స్పష్టంగా చెప్పాడు.

అపొ.కా. 11:15-18

15 నేను మాటలాడ నారంభించినప్పుడు పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను.

16 అప్పుడు -యోహాను నీళ్లతో బాప్తిస్మమిచ్చెను గాని మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుదురని ప్రభువు చెప్పిన మాట నేను జ్ఞాపకము చేసికొంటిని.

17 కాబట్టి ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన మనకు అనుగ్రహించినట్టు దేవుడు వారికి కూడ సమానవరము అనుగ్రహించి యుండగా, దేవుని అడ్డగించుటకు నేను ఏపాటవాడినని చెప్పెను.

18 వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక -అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి.

పేతురు తిరిగి యేరూషలేముకు చేరుకొన్న తరవాత కోర్నేలీ ఇంటిలో జరిగిన విషయాలను వివరిస్తూ అక్కడ జరిగిన సంఘటన, పెంతెకోస్తు దినాన 120 మంది శిష్యులు పొందిన బాప్తిస్మం ఒక్కటే అని స్పష్టంగా చెప్పాడు.

కాబట్టి, ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తును నమ్మిన తర్వాత పెంతుకొస్తు దినంలోలాగే పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన మరొక సందర్భం మనకి ఉంది.

## ఎఫెస్సులో విశ్వాసులు

ప్రజలు చివరిసారిగా ఎఫెస్సులో పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన సన్నివేశం అపొ.కా. 19లో నమోదు చేయబడింది. ఇక్కడ అపోస్తలుడైన పౌలు బాప్తిస్మమిచ్చు యోహానుచేత నీటిలో బాప్తిస్మం పొందిన కొంత మందిని కలిశాడు. వాళ్ళకి యేసు క్రీస్తు సేవ మొదలైనప్పటినుండి యేమి జరిగిందో తెలీదు.

అపొ.కా. 19:1-7

1 అపొల్లో కొరింథులో నున్నప్పుడు జరిగినదేమనగా, పౌలు పై ప్రదేశములలో సంచరించుచు ఎఫెసునకు వచ్చి కొందరు శిష్యులను చూచి -మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా? అని వారి నడుగగా

2 వారు -పరిశుద్ధాత్ము డున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి.

3 అప్పుడతడు -ఆలాగైతే మీరు దేనిని బట్టి బాప్తిస్మము పొందితిరని అడుగగా వారు -యోహాను బాప్తిస్మమును బట్టియే అని చెప్పిరి.

4 అందుకు పౌలు -యోహాను తన వెనుక వచ్చువాని యందు, అనగా యేసునందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు, మారుమనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనని చెప్పెను.

5 వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి.

6 తరువాత పౌలు వారిమీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలుపెట్టిరి.

7 వారందరు ఇంచుమించు పండ్రెండుగురు పురుషులు.

పౌలు మొదటి ప్రశ్న "మీరు నమ్మినప్పుడు పరిశుద్ధాత్మను పొందారా" అని అడిగింది ఆసక్తికర విషయం. అపొ.కా. 19లో  పౌలు చేసినట్టుగా, కొత్త విశ్వాసులు యేసు క్రీస్తుని నమ్మిన తర్వాత,

పరిశుద్ధాత్మను పొందేలా వాళ్ళ కోసం ప్రార్థించడం సాధారణమైన విషయమని మరోసారి సూచిస్తుంది. పౌలు యేసు క్రీస్తు గురించి బోధించాడు, నీటిలో బాప్తిస్మమిచ్చాడు. ఆ మీదట పరిశుద్ధాత్మను పొందేలా, అంటే పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందేలా వాళ్ళకోసం ప్రార్థించాడు. మరోసారి, ఇంతకు ముందులా, పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో లేక పరిశుద్ధాత్మలో బాప్తిస్మంతోపాటు అసాధారణమైన ప్రత్యక్షతలు – అంటే భాషల్లో మాట్లాడడం, ఇక్కడైతే ప్రవచించడం కూడా జరిగింది.

## నమోదైన ఐదు సన్నివేశాల సారాంశం

నమోదైన ఐదు సన్నివేశాలు మూడింటిలో పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినవాళ్లు భాషల్లో మాట్లాడారు. ఇతర రెండు సన్నివేశాల్లో, సమరయలో అసాధారణమైనదేదో జరిగింది. పౌలు విషయంలోనైతే అతడు భాషల్లో మాట్లాడాడు. కాబట్టి, నమోదైన ఐదు సన్నివేశాల్లోనూ అసాధారణమైనదేదో జరిగినట్టు చెప్పడం సబబే. అలానే ఐదులో నాల్గింటిలో పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినప్పుడు వాళ్ళు భాషల్లో మాట్లాడినట్టు నిశ్చయంగా చెప్పవచ్చు.

ఐదులో మూడుసార్లు, పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొంది ఆ తర్వాత నీటిలో బాప్తిస్మం పొందారు. ఐదులో రెండు సార్లు, అంటే సమరయ, ఎఫెసుల్లో, నీటిలో బాప్తిస్మం పొంది ఆ తర్వాత పరిశుద్ధాత్మలో బాప్తిస్మంపొందారు. కాబట్టి దేవుడు రెండు విధాలుగానూ పనిచేయవచ్చని చెప్పడం సమంజసమే. ఈ ప్రక్రియలో "నిర్ణీత" దశలంటూ ఏమీ లేవు.

పరిశుద్ధాత్మలో బాప్తిస్మం ఉద్దేశం ఏంటంటే ఒక సాక్షిగా ఉండడం కోసం శక్తిని పొందడం. ఆ శక్తిని పొందడం బాషల్లో మాట్లాడడంలాటి అసాధారణ ప్రత్యక్షతల ద్వారా తెలియచేయబడుతుంది. అదే ఆత్మ వరమని లేదా ఆత్మ ప్రత్యక్షత (1కొరింధీ 12:7-11) అని మనకు తెలుసు. కాబట్టి, ఇక్కడ మనం కొన్ని మినహాయింపులను ఇద్దాం:

- మనం పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందినప్పుడు మనకు శక్తి, వరాలు రెండూ లభిస్తాయి. అప్పటినుండి ఆత్మదేవుడు విశ్వాసిని శక్తితో నింపి లేక ధరింపచేసి, తొమ్మిది వరాలన్నిటినీ సాధ్యమైనంత వరకు విశ్వాసికి అందుబాటులో ఉంచుతాడు. ఇవి "ఆత్మ వరాలని," ఒక వ్యక్తికి చెందిన వరాలు కాదని గుర్తుంచుకోవాలి. కాబట్టి ఈ వరాలు పరిశుద్ధాత్మునికి చెందినవి, అవి విశ్వాసి ద్వారా పనిచేస్తాయి. విశ్వాసి ఈ వరాలను సరిగ్గా కనుపరిచేందుకు పరిశుద్ధాత్మునితో సహకరిస్తూ పనిచేయడం నేర్చుకోవాలి.

- మనకు లభించే శక్తి పరిశుద్ధాత్మ వరాలు కనుపరచడం ద్వారా బహిర్గతమౌతుంది. దీని ఫలితంగా సూచక క్రియలు, అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు, స్వస్థతలు, దేవుని అసాధారణ కార్యం జరుగుతుంది.
- సర్వసాధారణంగా కనపడే మొదటి వరం భాషల్లో మాట్లాడడం. దేవుడు ఒక ఉద్దేశంతో పని చేస్తుంటాడు. ఈ తెలియని భాషల్లో మాట్లాడే వరం ఇతర ఆత్మ వరాలను మనలోకి ప్రవహించేలా చేసేందుకు సహాయపడుతుంది.

# 3. సాధారణ ప్రశ్నలు

ఈ అధ్యాయంలో పరిశుద్ధాత్మతో బాప్తిస్మానికి సంబంధించిన కొన్ని సాధారణ ప్రశ్నలకు సమాధానం కోసం ప్రయత్నం చేద్దాం.

## లోపల నివశించడానికి బాప్తిస్మానికి మధ్య తేడా ఏంటి?

ఎప్పుడైతే ఒక వ్యక్తి ప్రభువైన యేసు క్రీస్తుని విశ్వసిస్తాడో అతను తిరిగి జన్మిస్తాడు. మనం ఆత్మ వలన జన్మించాం. గలతీ 4:6 చెప్పినట్టు "మరియు మీరు కుమారులై యున్నందున-నాయనా తండ్రి, అని మొర్రపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను." మనం ఇప్పటికే పరిశుద్ధాత్మకు ఆలయాలం, ఆత్మ దేవుడు మనలో (మనతో) ఉన్నాడు. అలాంటప్పుడు, విశ్వాసి పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందడం కోసం ప్రార్థించవలసిన అవసరం ఏంటి? కొంతమంది ఇలా వాదిస్తారు: "పరిశుద్ధాత్ముడు వేరు వేరు భాగాలుగా రాడు. ఎందుకంటే ఆయన ఒక వ్యక్తి. కాబట్టి నువ్వు ఆయన్ని కలిగి ఉండడం అంటే, ఆయన్ని పూర్తిగా కలిగి ఉన్నట్టే."

అయితే, అధ్యాత్మికమైన వాటికి, భౌతికమైన వాటికి మధ్య పోలికలు ఉన్నప్పటికి, వ్యత్యాసాలు కూడా ఉన్నాయి. అధ్యాత్మిక విషయాలు మనం సహజంగా చూసే దానికన్నా చాలా భిన్నంగా ఉంటాయి. ఒక వ్యక్తిని సహజంగా శరీరంతో చూసినప్పుడు నిజంగానే, మీరు ఆ వ్యక్తిని పూర్తిగా చూస్తారు. ఆ వ్యక్తి తన శరీరంలో కొంతభాగాన్ని వేరే చోట విడిచిపెట్టలేడు. అయితే, పరిశుద్ధాత్మను ఒక వ్యక్తిగా చూసినప్పుడు దానిలో చాలా పెద్ద వ్యత్యాసముంది. పరిశుద్ధాత్మ, మనవలె కాక, అనంతమైనవాడు. ఆయన వస్తాడు, వస్తూ వుంటాడు, ఎందుకంటే ఆయన అనంతమైనవాడు. మనం ఆయన్ని "ఎక్కువ" కలిగి ఉండవచ్చు, ఎందుకంటే ఆయన అనంతుడు, మన జీవితాల్లో ఆయన అనుభూతి ఎంత అనేదానికి అంతం లేదు.

లేఖనాల్లో పరిశుద్ధాత్మయొక్క వేర్వేరు కొలతలను మనం చూస్తాం. మనం మోషే మీద వున్న ఆత్మ 70 మంది పెద్దలకు పంచి ఇవ్వబడడం చూస్తాం (సంఖ్యా 11:16-30). మోషేకు వున్న జ్ఞానాత్మలో కొంత యెహోషువకు వున్నట్టు మనం చూస్తాం (ద్వితీ 34:9). ఏలియా పరలోకానికి కొనిపోబడిన తర్వాత, ఎలీషా మీద రెండంతల ఆత్మ దిగినట్టు మనం చూస్తాం (2రాజులు 2:9-10). యేసు మీద కొలతలేని ఆత్మ ఉన్నట్టు బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించాడు (యోహాను 3:34).

విశ్వాసి జీవితంలో, ఆత్మ దేవుని అంతరంగ పరిచర్యకు ఆత్మయొక్క బాప్తిస్మానికి మధ్య వ్యత్యాసాన్ని ఈ రెండు వాక్యభాగాలను చూడడం ద్వారా అర్ధం చేసుకోవచ్చు:

యోహాను 4:13-14

13 అందుకు యేసు -ఈ నీళ్లు త్రాగు ప్రతివాడును మరల దప్పిగొనును.

14 నేనిచ్చు నీళ్లు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు. నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీట బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను.

యోహాను 7:37-39

37 ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి -ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను.

38 నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులో నుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను.

39 తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచ బడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడలేదు.

ప్రభువైన యేసు యోహాను 4లో నీటి బుగ్గ గురించి చెప్పాడు, యోహాను 7లో నది గురించి చెప్పాడు. నీటిబుగ్గ విశ్వాసి లోపల ఉంటుంది, నది విశ్వాసిలోనుండి బయటికి పారుతుంది. లోపలవున్న నీటిబుగ్గ విశ్వాసికి నిత్యజీవాన్ని తెస్తుంది. విశ్వాసిలో నుండి పారే నది ఇతరుల కోసం విశ్వాసి ద్వారా ఇవ్వబడిన పరిశుద్ధాత్ముని సన్నిధి మరియు శక్తి. అవే నీళ్ళు కానీ కొలతలు వేరు ఉద్దేశాలు వేరు. కాబట్టి, కార్యాన్ని చేసేది అదే ఆత్మ కానీ కొలతలో, ఉద్దేశంలో వ్యత్యాసం వుంది.

## 1 కొరింథీ 12:13 సంగతి ఏంటి?

1 కొరింథీ 12:13

ఏలాగనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరము లోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి.

కొన్నిసార్లు ప్రజలు 1కొరింథీ12:13ని మనమంతా పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందామని చెప్పడానికి ఉపయోగిస్తారు. రక్షించే విశ్వాసం ఒకటి ఉంది (ఎఫెసి 4:5), కానీ విశ్వాసికి బోధించవలసిన, విశ్వాసి అనుభవించే అనేకమైన బాప్తిస్మాలు ఉన్నాయి (హెబ్రీ 6:2).

రక్షించే బాప్తిస్మం ఒకటి ఉంది అది ఒక శరీరంలోకి బాప్తిస్మం, అది 1కొరింధీ12:13లో పేర్కొనబడింది. మనం క్రీస్తు శరీరంలోకి పరిశుద్ధాత్మచేత బాప్తిస్మం పొందాం. ఇది రక్షణ పొందినప్పుడు జరుగుతుంది.

తర్వాత నీటి బాప్తిస్మం ఉంది, అక్కడ మనం నీటిలో బాప్తిస్మం పొందుకున్నాం. మనం వేరే విశ్వాసిచేత నీటిలో బాప్తిస్మం ఇవ్వబడ్డాం. ఒక విశ్వాసి నీటి బాప్తిస్మాన్ని యేసు నామంలో (యేసుయొక్క అధికారంతో), తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామంలో (మత్తయి 28:18-20) ఇస్తాడు. నీటి బాప్తిస్మం ప్రాధమికంగా మనం యేసుక్రీస్తు శిష్యునిగా ఉండడాన్ని ప్రకటించడం, ఆయన పేరుతో మనకు గుర్తింపునివ్వడం. నీటి బాప్తిస్మం రక్షణ పొందిన తర్వాత ఎప్పుడైనా జరుగుతుంది.

అలాగే పరిశుద్ధాత్మ బాప్తిస్మం కూడా ఉంది. మనం పరిశుద్ధాత్మలో యేసు ద్వారా బాప్తిస్మం పొందాం (మత్తయి 3:11; అపొ.కా. 1:5,8). ఈ బాప్తిస్మం శక్తి కోసం, శుద్ధీకరణ కోసం. ఈ పుస్తకం అంశమైన పరిశుద్ధాత్మ బాప్తిస్మం రక్షణ పొందిన తర్వాత ఎప్పుడైనా జరగొచ్చు లేదా అపొ.కా. 10లో కొర్నేలీ ఇంటిలో జరిగినట్టు రక్షణ పొందే సమయంలోనే జరగొచ్చు.

కాబట్టి ఈ మూడు బాప్తిస్మాల్లో,  బాప్తిస్మం ఎవరు ఇచ్చారు, దేనిలోకి మనం బాప్తిస్మం పొందాం, బాప్తిస్మం యొక్క వుద్దేశం అనే వాటిల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. కాబట్టి, 1కొరింధీ 12:13 క్రీస్తు శరీరంలోకి బాప్తిస్మాన్ని సూచిస్తుంది, అది పరిశుద్ధాత్మలో బాప్తిస్మానికి భిన్నమైంది.

## భాషలు ఎందుకు?

దేవుడు తెలియని భాషల్లో మాట్లాడడం లాంటి ఆత్మవరాన్ని రూపొందించినట్టు ఆలోచించడం చాలా ఆసక్తికరంగా ఉంటుంది, ఇక్కడ మనం ఆత్మ ద్వారా మనుషుల, దేవదూతల భాషల్లో మాట్లాడతాం (1 కొరింధీ 13:1). అలాగే దేవుడు దీనిని విశ్వాసి పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినప్పుడు బయలుపరిచే మొదటి వరంగా వాడడం కూడా ఆసక్తికర విషయమే. దేవుడు ఇలా ఎందుకు చేస్తున్నాడు? చాలామంది ఆలోచనలకి “ఇతర భాషల్లో మాట్లాడడం” అనేది అభ్యంతరకరంగా అనిపిస్తుంది.

కాని ఈ కారణాన్ని బట్టే మనం ఇతర భాషల్లో మాట్లాడడాన్ని హత్తుకోవాలి. మనం దేవుని నమ్ముతున్నాం. ఆయన జ్ఞానాన్ని నమ్ముతున్నాం. మన సొంత అవగాహనకు మించి ఆయన్ని నమ్ముతున్నాం. కాబట్టి మనం కేవలం ఆయన పనిచేసే విధానాన్ని హత్తుకొని దానితో వెళ్తున్నాం.

ఇక ఇతర వరాలన్నిటినీ కనుపరచడానికి, ఆయన్ని నమ్మి, మన సొంత అవగాహనను విడిచిపెట్టడానికి ఇలాటి విశ్వాసం మరియు ఆమోదం అవసరం. అప్పుడే ఆయనయొక్క శక్తి వరముల ద్వారా వెళ్లడౌతుంది.

## భాషల్లో మాట్లాడడం పరిశుద్ధాత్మ బాప్తిస్మానికి ఋజువా?

భాషల్లో మాట్లాడడంలోని ప్రయోజనాల మీద మరింత సమాచారం కోసం, ఉచిత APC ప్రచురణను దయచేసి చూడండి: apcwo.org/books లో ఉచితంగా డౌన్ లోడ్ చేసుకోడానికి అందుబాటులోవుంది.

అపొ.కా పుస్తకంలో నమోదైన ఐదు సంఘటనల్ని పరిగణిస్తే, ఈ ప్రశ్నకు సమాధానం “అవును.” వాళ్ళు పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందినప్పుడు భాషల్లో మాట్లాడారు. ఇది ఎదురు చూచిన సాధారణమైన విషయమే.

మరోప్రక్క, తొమ్మిది ఆత్మ వరాలు ఉన్నట్టు మనకి తెలుసు. కాబట్టి, ఒక విశ్వాసి ఆత్మతో బాప్తిస్మం పొందినప్పుడు, పరిశుద్ధాత్ముడు భాషల్లో మాట్లాడడం మినహా, ఇతర వరాల్లో వేటినైనా ఎంచుకుంటే ఏంటి అనేది ఒక సాధారణంగా ప్రశ్న. మనం దీన్ని పూర్తిగా అంగీకరిస్తాం, అలాగే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని అర్థం చేసుకున్నాం.

ఒక విశ్వాసి పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొంది, భాషల్లో మాట్లాడకుండా ఇతర వరాలను కనుపరచడం సాధ్యమేనా? అవును, సాధ్యమే.

అయితే, విశ్వాసి ఆత్మవరాలు తొమ్మిదిటినీ పొందుకోవాలన్నదే మా గురి కాబట్టి, వాళ్ళు పరిశుద్ధాత్మ బాప్తిస్మం కోసం ప్రార్థించినప్పుడు, భాషల్లో మాట్లాడడం ఆశించాలని, ఎదురు చూడాలని విశ్వాసుల్ని మేము ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం. త్వరలోనే లేక కొంతకాలం తర్వాతైనా వాళ్ళు ఇతర భాషల్లో మాట్లాడడం మొదలుపెడతారు. మనం అక్కడ ఆగం. ఆత్మవరాలు తొమ్మిదింటినీ అత్యాసక్తితో కోరుకోవాలని మేము వాళ్ళని ప్రోత్సహిస్తాం.

ఇతర భాషల్లో మాట్లాడమని విశ్వాసులందరినీ మనం ప్రోత్సహించవచ్చు, ఎందుకంటే విశ్వాసులందరూ అలా చేస్తారని చెప్తూ మార్కు 16:17-18లో ప్రభువైన యేసు ఇలా అన్నారు: “నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు కనపడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; కొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది

త్రాగిననూ అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థతనొందుదురు…"

## పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందడానికి నేను "వేచి వుండాలా"?

లేదు. మనం వేచి వుండవలసిన అవసరం లేదు. అవును, మనం విశ్వాసంతో ప్రార్థించి, ఎదురుచూడాలి. కాని మనం చాలా రోజులు "వేచి వుండనవసరం" లేదు. మొదటి 120 మంది విశ్వాసులు యెరుషలేములో పెంతుకొస్తు దినం వరకు వేచి ఉండవలసి రావడానికి కారణం ఏంటంటే దేవుడు ఆ రోజున తన ఆత్మను కుమ్మరించడానికి నిర్ణయించాడు. ఆ తర్వాతి సందర్భాల్లో ప్రజలు పరిశుద్ధాత్మ బాప్తిస్మం కోసం ప్రార్థించారు, అలా ప్రార్థించే సమయంలో పొందుకోడం మనం చూడవచ్చు.

## పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందడానికి నామీద చేతులు ఉంచడం అవసరమా?

అవసరం లేదు. ప్రభువైన యేసు పరిశుద్ధాత్మలో మనకు బాప్తిస్మం ఇస్తాడని గుర్తుపెట్టుకోవాలి. కాబట్టి ఆయన వేరొకరిని నీకోసం ప్రార్థించడానికి వాడుకోవచ్చు లేదా మరొకరు నీ మీద చేతులుంచి ప్రార్థించకుండానే ఆయన నీకోసం దీన్ని చేయగలడు. నువ్వు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందడానికి నీకోసమెవ్వరూ ప్రార్థించకుండానే వ్యక్తిగతంగా ప్రార్థించి విశ్వాసం ద్వారా పొందవచ్చు. పెంతెకొస్తు దినాన అలాగే కొర్నేలీ ఇంటివద్ద, వాళ్లమీద ఎవ్వరూ చేతులుంచకుండానే పరిశుద్ధాత్ముడు దిగాడు.

## పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందడానికి ముందు నేను నీటిలో బాప్తిస్మం పొందడం అవసరమా?

అవసరం లేదు. పౌలు మరియు కొర్నేలీ ఇంటి విషయంలోనూ మనం ఇప్పటికే చూసినట్టు, వాళ్ళు మొదట పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొంది, ఆ తర్వాత నీళ్ళలో బాప్తిస్మం పొందారు. సమరయలోను, ఎఫెసులో విశ్వాసుల విషయంలోనైతే మొదటిగా నీళ్ళల్లో బాప్తిస్మం పొంది ఆ తర్వాత ఆత్మలో బాప్తిస్మం పొందారు. కాబట్టి దేవుడు రెండు విధాలుగా పనిచేస్తాడు.

## భాషలు ఎల్లప్పుడూ అర్ధమవ్వాలా?

అపొ.కా 2లో పెంతుకొస్తు దినాన, వాళ్ళకి తెలిసిన భాషల్లో దేవుని ఆశ్చర్య కార్యాలను ప్రజలు విన్నట్టు మనకి తెలుసు. అ రోజున పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన 120 మంది విశ్వాసుల్లో కొంతమంది అర్ధంకాని భాషల్లో మాట్లాడి ఉండవచ్చు, వీటిలో భూసంబంధమైన, పరలోక సంబంధమైన భాషలు ఉండే అవకాశాన్ని తీసివేయలేం. 120 మందీ అక్కడ ఉన్న ప్రజల భాషల్లోనే మాట్లాడారని చెప్పడం తప్పు. లేఖనాలు చెప్పింది ఏంటంటే అక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ విషయాలను తమ భాషలో విన్నారు. అందువల్ల 120 మంది ఇతర భాషల్లో మాట్లాడినప్పుడు తెలియని వేరే భాషలు వాడిన అవకాశం లేకపోలేదు.

అపొ.కా. 2:7-11

7 అంతట అందరు విభ్రాంతినొంది ఆశ్చర్యపడి -ఇదిగో మాటలాడుచున్న వీరందరు గలిలయులు కారా?

8 మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపు భాషతో వీరు మాటలాడుట మనము వినుచున్నామే. ఇదేమి?

9 పార్తీయులు, మాదీయులు, ఏలామీయులు, మెసొపొతమియ, యూదయ, కప్పదొకియ, పొంతు, ఆసియ, ఫ్రుగియ, పంపులియ, ఐగుప్తు అను దేశముల యందలివారు,

10 కురేనే దగ్గర లిబియ ప్రాంతముల యందు కాపురమున్నవారు, రోమా నుండి పరవాసులుగా వచ్చినవారు, యూదులు, యూదమత ప్రవిష్టులు,

11 క్రేతీయులు అరబీయులు మొదలైన మనమందరమును, వీరు మన భాషలతో దేవుని గొప్ప కార్యములను వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి.

అపొ.కా 10లోని,19లోని లేఖనాలు, వాళ్ళు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినప్పుడు, వాళ్ళందరూ అక్కడ వున్నవాళ్లకి అర్ధమయ్యే భాషల్లో మాట్లాడారని ఖచ్చితంగా చెప్పలేదు.

మరోప్రక్క, మనం భాషల్లో మాట్లాడినప్పుడు, మనుషులు లేక దేవదూతల భాషల్లో మాట్లాడవచ్చని (1కొరింధీ 13:1) లేఖనాలు చెప్తున్నాయి. కాబట్టి, ఎవరూ అర్ధం చేసుకోలేని భాషల్లో మనం మాట్లాడ గలమని ఇది ఖచ్చితంగా సూచిస్తుంది. అందుకే, అపోస్తలుడైన పౌలు మనం ఇతర భాషల్లో మాట్లాడేటప్పుడు “అతన్ని ఎవరూ అర్ధం చేసుకోరు” అని స్పష్టంగా చెప్పాడు.

1 కొరింధీ 13:1

మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణ లాడు తాళమునై యుందును.

1 కొరింథీ 14:2
ఎందుకనగా భాషతో మాటలాడువాడు మనుష్యులతో కాదు దేవునితో మాటలాడుచున్నాడు; మనుష్యుడెవడును గ్రహింపడుగాని వాడు ఆత్మవలన మర్మములను పలుకు చున్నాడు.

లేఖనాల్లో చూసినట్టు, భాషల్లో మాట్లాడడం/ప్రార్ధించడంలో చాలా రకాలు ఉపయోగాలు ఉన్నాయని మనం అర్ధం చేసుకోవాలి. వాటిలో ఇవి ఉన్నాయి:

1. వ్యక్తిగత ప్రార్ధన, విజ్ఞాపన మరియు బలపడడం కోసం భాషలు: ఇది భాషలు మాట్లాడడంలో వున్న సర్వ సాధారణ ప్రయోజనం; విశ్వాసి భాషల్లో మాట్లాడినప్పుడు లేక ప్రార్ధించినప్పుడు అంతరంగ పురుషుడు బలపరచబడడం, దేవునితో నేరుగా మాట్లాడడం, ఇతరుల కోసం విజ్ఞాపన జరుగుతుంది (1కొరింథీ 14:2,4; రోమా 8:26-27).
2. తర్జుమా కోసం భాషలు: ఒక సమావేశంలో ఒక విశ్వాసి భాషల్లో సందేశాన్ని ఇవ్వడానికి నడిపించ బడినప్పుడు తర్జుమా ఉంటుంది, తద్వారా పాల్గొన్నవాళ్ళందరూ అర్ధం చేసుకుంటారు, బలపరచబడతారు (1కొరింథీ 14:5,13).
3. అవిశ్వాసికి ఒక సూచకక్రియగా భాషలు: విశ్వాసి అక్కడవున్న అవిశ్వాసులకు అర్ధమయ్యే భాషలో మాట్లాడేందుకు ఆత్మ దేవుడు వీలుకల్పిస్తాడు, ఫలితంగా వాళ్ళు ప్రభువుని గురించిన నిజాన్ని వింటారు (1కొరింథీ 14:22; అపొ.కా 2:7-11).

కాబట్టి ఈ ప్రశ్నకు సమాధానం ఏంటంటే, “లేదు, భాషలు ఎల్లప్పుడూ అర్ధం చేసుకోవలసిన అవసరం లేదు.”

# 4. పొందడానికి సూచనలు, ప్రార్థన

పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందడం అనేది దేవుని యొక్క స్వకార్యం. మనం దాన్ని తయారు చేయలేం లేదా ప్రజలను ఇందులోకి బలవంతం లాగలేం. మనం ఏమి చెయ్యొచ్చంటే దేవుని వాక్యం ఏమైతే చెప్తుందో దాన్ని ప్రజలకి నేర్పించవచ్చు, ఆచరించగల సూచనలు కొన్నిటిని పంచుకోవచ్చు, ఆ తర్వాత ప్రార్థన చెయ్యొచ్చు. దేవుడు  తన వాక్య విషయంలో ఎల్లపుడూ నమ్మదగినవాడు, కాబట్టి తన వారికి బాప్తిస్మం ఇస్తాడు. దప్పిగొనిన వాళ్లమీద తన ఆత్మను ఆయన కుమ్మరిస్తాడు (యెషయా 44:3).

## పరిశుద్ధాత్మలో బాప్తిస్మం ఇచ్చేవాడు యేసు కాబట్టి ఆయనవైపు చూడు

యేసు పరిశుద్ధాత్మలో మనకు బాప్తిస్మం ఇస్తాడని బైబిలు చెప్తుంది (మత్తయి 3:11). కాబట్టి, ఒకరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందడానికి పాస్టరు లేక దేవుని సేవకుని అవసరం లేదు! మనకు బాప్తిస్మం ఇవ్వమని, తన పరిశుద్ధాత్మను కుమ్మరించమని, యేసుని అడగొచ్చు. ఆయన తన ఆత్మను కుమ్మరిస్తుండగా పరలోకపు భాషలు వస్తాయి. అపొ.కా. గ్రంథంలో అదే జరిగింది- ప్రజలు పరిశుద్ధాత్మను పొందుకున్న ప్రతిసారి, అసాధారణమైనది ఏదో ఒకటి జరిగింది. వాళ్ళు భాషల్లో దేవుని ఆరాధించడం మొదలుపెట్టారు.

## నువ్వు ఒక విశ్వాసివి, నువ్వు ఇతర భాషల్లో మాట్లాడవచ్చు

నువ్వు ఒక విశ్వాసిగా ఇతర భాషల్లో మాట్లాడవచ్చని గుర్తుంచుకో. ప్రభువైన యేసు మీరు భాషలు మాట్లాడవచ్చని మార్కు 16:17-18 లో చెప్పాడు: “నమ్మినవారివలన ఈ సూచకక్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు; పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగిననూ అది వారికి హాని చేయదు, రోగులమీద చేతులుంచి నప్పుడు వారు స్వస్థత నొందుదురు.”

## విశ్వాసంతో అడుగువెయ్యి

ఆత్మయొక్క వాగ్దానాన్ని మనం విశ్వాసం ద్వారా పొందుకుంటాం. ఇది ఆత్మ దేవుని వరం, ఈ వాగ్దానాన్ని పొందుకోడానికి నీకు కొద్దిపాటి విశ్వాసం ఉంటే చాలు.

గలతీ 3:13-14
13 ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు,
14 అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తు యేసు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మన కోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను. ఇందును గూర్చి -మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడి యున్నది.

## భయాలన్నిటినీ త్రోసిపుచ్చు

నువ్వు పొందుకోనున్న "వేరే" ఆత్మను గురించి భయపడవద్దు. నీకు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం ఇవ్వమని ప్రభువైన యేసుని ప్రార్థించి అడిగినప్పుడు, అలానే జరుగుతుంది. లూకా 11:11-13 లో ప్రభువైన యేసు: "మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చేపనడిగితే చేపకు ప్రతిగా పామునిచ్చునా? గుడ్డునడిగితే తేలు నిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారై యుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగి యుండగా <u>పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించును</u>!" అని చెప్పాడు.

## ప్రశాంతంగా ఉండు, దేవుడిని ఏదో చెయ్యమని నువ్వు ఒత్తిడి చెయ్యడం లేదు.

పరిశుద్ధాత్మ వరాన్ని పొందుకోడానికి నువ్వు దేవుడుని అడుక్కోవలసిన పనిలేదు, ఆయన చేతుల్ని వంచవలసిన పనిలేదు, గంటలకొద్దీ వేచివుండి, బతిమలాడి, ఏడ్చి, కన్నీరు పెట్టవలసిన అవసరంలేదు. దేవుడు తన వాగ్దానాన్ని నీ జీవితంలో నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నాడు. కేవలం అడిగి విశ్వాసంతో పొందుకో! నీకు ఉండవలసినదల్లా, యేసు మార్కు 11:24లో చెప్పినట్టు: "ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగును." ఇప్పుడు మరికొన్ని నిమిషాల్లో, నువ్వు ప్రార్థిస్తుండగా, నువ్వు ఏదైతే అడుగుతావో దాన్ని అడిగిన క్షణంలోనే నువ్వు పొందుతావని నమ్ము.

## పరిశుద్ధాత్మ భాషను ఇస్తాడు, కాని నువ్వు మాట్లాడాలి

అపో.కా. 2:4
అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

కింద ఇవ్వబడిన ప్రార్థన చేసిన తర్వాత, నీ నోటిని తెరచి ఏదివస్తే అది మాట్లాడు. నీ స్వరం నీ స్వరపేటిక పనిచేస్తాయి. పరిశుద్ధాత్ముడు మాట్లాడడు. నువ్వు మాట్లాడడం చేయాలి. ఆయన భాషను మాత్రమే ఇస్తాడు.

## ఒక భాష అంటే శబ్దాల మేళవింపు

భాష మాట్లాడడంలో కేవలం శబ్దాలు చేయడమే ఉంటుంది అని గుర్తుంచుకోవాలి. ఎప్పుడైతే ఈ శబ్దాలు అర్థమయ్యి, ఒక ఖచ్చితమైన క్రమాన్ని పాటిస్తాయో, ఆ భాషలో నువ్వు ఏమి చెప్తున్నావో దాని అర్థాన్ని ఇతరులు తెలుసుకుంటారు. భాషలో మనం మనుషుల లేక దేవదూతల భాషలు మాట్లాడతాం. కాబట్టి పరిశుద్ధాత్మ భాషను ఇస్తాడు (శబ్దాలను అందిస్తాడు లేదా ప్రేరేపిస్తాడు); నువ్వు నీ స్వరానికి సంబంధ అవయవాలను వాడి శబ్దాలు చేయాలి. ఈ శబ్దాలు నువ్వు నేర్చుకొన్న భాషలోనివికాదు గనుక, ఈ శబ్దాలు నీ మనసుకి అర్థం కావు. మొదట్లో నీకు ఏవో వింతశబ్దాలు చేస్తునట్టు అనిపించవచ్చు. ఇవి తెలియని భాషలోని మాటలు (శబ్దాలు). ముందుకు వెళ్ళండి వాటిని వినిపించండి. విశ్వాసంతో అడుగు వేసినప్పుడు, మరిన్ని మాటలు రావడం మొదలౌతుంది.

## ఒకసారి ఒక భాష మాత్రమే

నువ్వు ఒకేసారి రెండు భాషల్ని మాట్లాడలేవని గుర్తుపెట్టుకోవాలి. కాబట్టి, నీకు తెలిసిన సొంత భాషలో(ల్లో) ఏదీ మాట్లాడే ప్రయత్నం చెయ్యొద్దు. చాలా వేగంగా "ప్రైజ్ ద లార్డ్" లేదా "హలెలూయ" అని పదేపదే చెప్పే ప్రయత్నం చేయొద్దు. అలా చేయవలసిన అవసరంలేదు. అవి ఆత్మ విడుదల చేయాలనుకున్న భాషయొక్క ప్రవాహాన్ని అడ్డుకుంటాయి. దాని బదులు, ప్రార్థన చేశావు కాబట్టి, కేవలం విశ్వాసపుటడుగు వేసి, కొత్త భాషలు మాట్లాడు. నువ్వు మాట్లాడతావని యేసు చెప్పాడు కాబట్టి, నువ్వు మాట్లాడగలవు!

## దేవుడు ఆత్మయొక్క మనస్సు అర్ధంచేసుకుంటాడు (అన్ని భాషల్లో)

నీ హృదయంలోకి చూసే దేవుడు, పరిశుద్ధాత్మ నీ ద్వారా విడుదల చేసేదాన్ని అర్ధం చేసుకుంటాడు.

రోమా 8:27
మరియు హృదయములను పరిశోధించువాడు ఆత్మయొక్క మనస్సు ఏదో యెరుగును. ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు.

నువ్వు మాట్లాడేది నీకు అర్ధం కావడం లేదనే దాని గురించి చింతించవద్దు. అపోస్తలుడైన పౌలు అదే చెప్పాడు, ఆత్మలో ప్రార్ధించినప్పుడు, పరిశుద్ధాత్మ ద్వారా మన ఆత్మ ప్రార్ధిస్తుంది, మనం అర్ధం చేసుకోవడం ఉండదు: “నేను భాషతో ప్రార్ధన చేసినయెడల నా ఆత్మ ప్రార్ధన చేయును గాని నా మనస్సు ఫలవంతంగా ఉండదు” (1కొరింధీ 14:14). పరిశుద్ధాత్మ నీ ద్వారా ఏదైతే విడుదల చేస్తున్నాడో దాన్ని దేవుడు అర్ధం చేసుకుంటాడు, కావాల్సింది కూడా అదే.

## ప్రార్ధన

నువ్వు పరిశుద్ధాత్మ బాప్తిస్మం అడిగి పొందడానికి ఓ చిన్న ప్రార్ధన. ఆ తర్వాత విశ్వాసంతో ఒక అడుగు ముందుకి వేసి పరిశుద్ధాత్మ నీకు ఇచ్చిన భాషల్లో మాట్లాడు.

ప్రియమైన యేసు ప్రభువా, నేను ఒక విశ్వాసిని. నాకు పరిశుద్ధాత్మ బాప్తిస్మం ఇవ్వమని అడుగుతున్నాను, తద్వారా నీ కోసం సాక్షిగా ఉండడానికి శక్తిని పొందుకుంటాను. పరలోకపు తండ్రీ, చివరి దినాల్లో చేస్తానని వాగ్దానం చేసినట్టు దయచేసి నా మీద నీ ఆత్మను కుమ్మరించమని యేసు నామమున అడుగుచున్నాను. విశ్వాసం ద్వారా పరిశుద్ధాత్మ కుమ్మరింపుని పరిశుద్ధాత్మ వరములన్నిటితో కలిపి ఇప్పుడు నేను పొందుతున్నాను. పరిశుద్ధాత్మ ఇప్పుడు నా మీద ఉన్నాడు, ఆయన తన వరములన్నిటితో నాలో వసించుచున్నాడు. ప్రభువైన యేసూ, వందనాలు. నేను ఒక విశ్వాసిని కాబట్టి, ఆత్మ ఇచ్చిన సామర్ధ్యం కొలది ఇప్పుడు నేను కొత్త భాషల్లో మాట్లాడుతున్నాను. నా జీవితం ద్వారా మిగిలిన ఆత్మ వరములన్నీ పారతాయని నేను ఎదురుచూస్తున్నాను. ప్రభువైన యేసూ, వందనాలు. పరిశుద్ధత్మా స్వాగతం!

పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందారు కాబట్టి పరిశుద్ధాత్మ వరములన్నిటి గురించి మీరు మరింతగా నేర్చుకోవాలని మేము ప్రోత్సహిస్తున్నాం. తద్వారా ఆయన వరములన్నిటినీ ప్రత్యక్షపరిచే నిమిత్తం ఆత్మకు ఎలా లోబడాలో నేర్చుకోవచ్చు. ఈ వరముల ద్వారా ప్రజలకు సేవను,

పరిచర్యను చేయవచ్చు. నువ్వు శక్తివంతమైన సాక్షిగా ఉంటావు. యేసుక్రీస్తు మహిమపరచబడతాడు!

# 5. నింపుదల, అభిషేకం, ఆత్మలో నడవడం

విశ్వాసి జీవితంలో పరిశుద్ధాత్ముని పనికి సంబంధించి కొత్త నిబంధనలో వేర్వేరు పదాలను, వ్యక్తీకరణలను మనం చూస్తాం. మనం ఉపయోగించే పదజాలంపై స్పష్టతను కొనసాగించడంలో సహాయ పడడానికి వీటిలో కొన్నిటిపై క్లుప్త వ్యాఖ్యానాన్ని మేం అందిస్తాం. ఆ పదాలన్నిటికీ ఇది పూర్తి వివరణ కాదని దయతో గమనించండి. మనం వాటి గురించి మరో పుస్తకం కోసం కనిపెడదాం.

మేడగదిలో 120 మంది పొందిన అనుభవం పరిశుద్ధాత్మలో బాప్తిస్మంగా సూచించబడింది (అపొ.కా 1:5). వాళ్ళు పరిశుద్ధాత్మతో నింపబడినట్టు కూడా మనం గమనిస్తున్నాం (అపొ.కా. 2:4). మరలా, అపొస్తలులు సమరయలో విశ్వాసుల మీదకి పరిశుద్ధాత్మ "దిగి రావాలని" ప్రార్థించారు, వాళ్ళు పరిశుద్ధాత్మను "పొందిరి" (అపొ.కా 8:16-17). అదేవిధంగా, కొర్నేలీ ఇంటిలో సమావేశమైన వాళ్లు కూడా పేతురు ప్రసంగిస్తుండగా పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందారు (అపొ.కా. 11:15-17). పరిశుద్ధాత్మ వాళ్లమీదకు "దిగాడు", "కుమ్మరింప" బడ్డాడు అపొ.కా 10:44-45). కాబట్టి, విశ్వాసులు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినప్పుడు, అ సమయంలో వాళ్ళు పరిశుద్ధాత్మతో నింపబడ్డారు, ఆత్మ వాళ్లమీదకు దిగి వచ్చాడు, అలానే వాళ్ళ మీద కుమ్మరించబడ్డాడు. ఒక విశ్వాసి పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినప్పుడు జరిగే దానిని సూచించడానికి ఈ వ్యక్తీకరణాలన్నీ ఆమోదించదగినవే.

## ఒక బాప్తిస్మం, అనేక నింపుదలలు

అపొ.కా. గ్రంథంలో మనం గమనించేది ఏంటంటే, పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన ఆ విశ్వాసులే తరచుగా ఆత్మతో నిండినట్టు లేదా పరిశుద్ధాత్మతో నిండినట్టు నివేదించబడింది:

అపొ.కా. 4:8
పేతురు పరిశుద్ధాత్మతో నిండినవాడై యిట్లనెను -ప్రజల అధికారులారా, పెద్దలారా,

అపొ.కా. 4:31
వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను. అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యము ధైర్యముగా బోధించిరి.

అపొ.కా. 6:3
కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతము.

అపొ.కా. 6:5
ఈ మాట జనసమూహమంతటికి ఇష్టమైనందున వారు, విశ్వాసముతోను పరిశుద్ధాత్మతోను నిండుకొనిన వాడైన స్తెఫను, ఫిలిప్పు, ప్రొకొరు, నీకానోరు, తీమోను, పర్మెనాసు, యూదుల మతప్రవిష్టుడును అంతియొకయ వాడును అగు నీకొలాసు అనువారిని ఏర్పరచుకొని

అపొ.కా. 7:55
అయితే అతడు పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఆకాశము వైపు తేరిచూచి, దేవుని మహిమను యేసు దేవుని కుడిపార్శ్వమందు నిలిచి యుండుటను చూచి

అపొ.కా. 11:24
అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు. బహు జనులు ప్రభువు పక్షమున చేరిరి.

అపొ.కా. 13:9
అందుకు పౌలు అనబడిన సౌలు పరిశుద్ధాత్మతో నిండినవాడై

అపొ.కా. 13:52
అయితే శిష్యులు ఆనందభరితులై పరిశుద్ధాత్మతో నిండినవారైరి.

అపొస్తలుడైన పౌలు ఆత్మ బాప్తిస్మము పొందిన (లేక ఆత్మతో నిండిన) విశ్వాసులకు తన పత్రికలు రాస్తూ వారిని ఆత్మతో నింపబడమనీ, ఆత్మలో నడుచుకోమనీ, ఆత్మలో జీవించమనీ ఆజ్ఞాపించాడు.

ఎఫెసీ 5:18-21
18 మరియు మద్యముతో మత్తులై యుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు. అయితే ఆత్మ పూర్ణులై యుండుడి.
19 ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు,
20 మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమును గూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు,

గలతీ 5:16,22-25
16 నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు.
22 అయితే అత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము.
23 ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. క్రీస్తు యేసు సంబంధులు
24 శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.
25 మనము ఆత్మననుసరించి జీవించు వారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము.

అపోస్తలుడైన పౌలు ఆత్మ-బాప్తిస్మం (లేదా ఆత్మతో-నింపబడిన) విశ్వాసులకు రాస్తూ వాళ్ళని ఆత్మతో నింపబడాలని, ఆత్మలో నడవాలని, ఆత్మలో జీవించాలని ఉపదేశించాడు.

మనం పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినప్పుడు, ఆ క్షణంలోనే మనం నింపబడి అభిషేకించబడతాం. ఆత్మతో నిండి ఉండడం అనేది మనలో ప్రతి ఒక్కరం విశ్వాసులంగా ఎలా జీవించాలో ప్రభావితం చేసే మనలోని పరిశుద్ధాత్మ యొక్క పని గురించి మాట్లాడుతుంది. ఇది మన నడకకు, ప్రవర్తనకు సంబంధించింది. అభిషేకించబడడం అనేది మనల్ని సేవకోసం శక్తిమంతుల్ని చేసే, మన పనిని ప్రభావితంచేసే పరిశుద్ధాత్ముని కార్యానికి సంబంధించింది. కాబట్టి పరిశుద్ధాత్మలో బాప్తిస్మం నింపుదలను, అభిషేకాన్ని ఇస్తుంది. బాప్తిస్మం పొందడం అంటే నింపబడడం, అభిషేకించబడడమే; అయితే ఒక విధంగా చెప్పాలంటే మనం ఈ రెంటినీ "చురుకుగా" ఉంచాలి.

## నింపబడి ఉండడం, ఆత్మలో నడవడం, జీవించడం

పైన ఇవ్వబడిన లేఖనాల నుండి మనం చూస్తున్నట్టు, పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినప్పుడు మనం నింపబడినప్పటికీ, మనం నింపబడుతూ ఉండాలి లేదా ఆత్మతో నింపబడి ఉండాలి. మనం నిరంతరం నింపబడుతూనే ఉండాలి. దీనికి కారణం ఆత్మకు శరీరానికి మధ్యఉండే నిరంతర సంఘర్షణ (గలతీ 5:17). నేను శరీరాన్ని పైచేయిగా ఉండనిస్తే, నేను "తక్కువ పూర్ణ"మైన ఆత్మను కలిగి ఉన్నాను, అంటే, నా మీద ఆత్మ ప్రభావం ఆమేరకు క్షీణించింది లేక తగ్గింది. కాని నేను ఆత్మతో నింపబడి ఉంటే, శరీరం అణచివేయబడుతుంది. మనం అత్మతో నింపబడి జీవించినప్పుడు, అపోస్తలుడైన పౌలు బోధించినట్టు "ఆత్మనుసారంగా నడచుట" (గలతీ 5:16), లేక "ఆత్మననుసరించి జీవించుట" (గలతీ 5:25)ను మనం చేస్తున్నట్టు. ఆత్మతో నింపబడిన వ్యక్తి శరీరం యొక్క పాపపు ఆశలను జయిస్తూ (గలతీ 5:16,24), జ్ఞానం, విశ్వాసం, కృతజ్ఞతతో నడుస్తూ,

దేవుని స్తుతిస్తూ, లోబడి నడుస్తూ, ఆత్మ ఫలాలను కూడా కనుపరుస్తాడు (గలతీ 5:22-23). ఆత్మతో నింపబడడానికి, మన హృదయాలను మనం స్వచ్ఛంగా స్వేచ్ఛగా ఉంచుకోవాలి. పాపాన్ని ఒప్పుకొని, 1 యోహాను 1:7,9 ప్రకారం ఆయన శుద్ధీకరణను వెంటనే పొందుకో. నువ్వు నొచ్చుకున్నట్టు అనిపించిన వెంటనే క్షమను విడుదల చెయ్యి. నిన్ను నింపడానికి ఆత్మ దేవుని ఆహ్వానించు. నీ సర్వస్వాన్ని ఆయనకు లోపరచు. ఆయన్ని ఆహ్వానించు. ఆయనతో సహవాసంలో ఉండు. ఇది మనం ఆత్మతో నిండి ఉండడంలో "చురుగ్గా ఉండేలా, ఆత్మలో జీవించేలా, ఆత్మలో నడిచేలా సహాయపడుతుంది.

## అభిషేకింపబడి ఉండడం

మనం ఆత్మలో బాప్తిస్మం పొందినప్పుడు, ఆత్మచేత అభిషేకం కూడా పొందుతాం. అభిషేకించబడడం అంటే, దేవుడు మన ద్వారా చేయాలనుకున్నది చేయడానికి ఆత్మ మనకు శక్తినివ్వడం (లూకా 4:17-19; అపొ.కా 10:38). మనం అన్నివేళలా క్రీస్తులో స్థిరంగా అభిషేకించబడి ఉన్నాము (2కొరింథీ 1:21). అయితే, మనం అన్ని వేళలా పనిచేయడంలేదు కాబట్టి, అభిషేకం అన్నివేళలా "చురుగ్గా" లేదు. ఎప్పుడైతే పరిశుద్ధాత్మ మన మీద కదులుతూ మన ద్వారా ఆయన చేయాలనుకున్న పని కోసం ఆయన శక్తిని విడుదల చేస్తాడో, ఆ సమయంలో (నువ్వు చేయాలనుకున్న ప్రతిదానికీ దేవుని అభిషేకం ఉంటుంది), మనం అభిషేకించబడ్డామని చెప్తాం (అభిషేకం చురుగ్గా ఉంది). అభిషేకం అంటే ఒక విశ్వాసి ద్వారా ప్రత్యక్షమయ్యే ఆత్మ యొక్క శక్తి. పరిశుద్ధాత్మ దీన్ని మొదలుపెట్టడానికి కొన్ని సమయాలు ఉంటాయి. ఆయన మనమీద కదలాడుతాడు అప్పుడు మనం పనిచేయడం మొదలుపెడతాం. కొన్నిసార్లు మనం పని మొదలుపెడతాం, అప్పుడు అభిషేకం ప్రవహించడం లేదా పనిచేయడం మొదలౌతుంది. పరిశుద్ధాత్మ యొక్క వరాలు అనేవి ప్రజలకు పరిచర్య చేయడానికి పరిశుద్ధాత్మయొక్క అభిషేకం (శక్తి) కనుపరిచే సాధనాలు (ఉపకరణాలు). అభిషేకంలో వివిధ రకాల అంతస్తులు ఉన్నాయి. మనం కొన్నిసార్లు ఇతర సమయాలకన్నా "ఎక్కువగా అభిషేకించబడతాం." విడుదల చేయబడిన శక్తి యొక్క పరిమాణం, ఆ సమయంలో చురుకుగా వున్న అభిషేకానికి అనుగుణంగా ఉంటుంది.

మనం నిరంతరం ఆత్మతో నిండి ఉండాలి. అదేవిధంగా, మనం సేవ చేస్తున్న ప్రతిసారీ (దేవుడు మనల్ని పిలిచి చేయమన్న పనిని చేయాలి) అభిషేకం కింద కదలాలి. అందుచేత, ఈ కోణంలో చూస్తే, పరిశుద్ధాత్మలో బాప్తిస్మం ఆరంభంలో ఉంటుంది, పునరావృతం అవుతుంది. మనం పరిశుద్ధాత్మలో ఒకసారి బాప్తిస్మం పొందుతాం, కాని లెక్కలేనన్నిసార్లు తిరిగి నింపబడతాం.

## బాహ్య అభిషేకం, అంతరంగ అభిషేకం

గమనించండి, " పై అభిషేకాన్ని", " లోపటి అభిషేకాన్ని" తికమక చెయ్యొద్దు. పై అభిషేకం అనేది సేవ చేయడం కోసం మనపై ఉన్న ఆత్మ. లోపటి అభిషేకం అనేది మనలోని ఆత్మ తన అంతరంగ కార్యాన్ని కొనసాగిస్తూ మనల్ని క్రీస్తు సారూప్యతలోకి మార్చడం. కాబట్టి 1యోహాను 2:20,27 విశ్వాసి లోపట జరిగే ఆత్మ కార్యాన్ని సూచిస్తుంది (అంటే అంతరంగ అభిషేకం).

1 యోహాను 2:20,27

20 అయితే మీరు పరిశుద్ధుని వలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు.

27 అయితే ఆయన వలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు బోధింప నక్కరలేదు, ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమే గాని అబద్ధము కాదు, అది అన్నిటిని గూర్చి మీకు బోధించుచున్న ప్రకారము గాను, ఆయన మీకు బోధించిన ప్రకారము గాను, ఆయనలో మీరు నిలచుచున్నారు.

ప్రభువైన యేసు వచ్చి మనకు ఇచ్చిన పరిశుద్ధాత్మ బాప్తిస్మం గురించి చాలామంది విశ్వాసులకు తెలియదు. సరైన బోధన లేకపోవడం వలన కొంతమంది విశ్వాసులు పరిశుద్ధాత్మ బాప్తిస్మం అంటే శబ్దం, అరవడం, కేకలు వేయడం, ఇతర విచిత్రమైన వ్యక్తీకరణలతో నిండిన సమావేశంగా భ్రమపడతారు. పరిశుద్ధాత్మ బాప్తిస్మం యొక్క ఉద్దేశాన్ని, దాని శక్తిని వాళ్ళు అర్ధం చేసుకోరు. ఈ సాధారణ దేవుని వాక్య ధ్యానం పరిశుద్ధాత్మ బాప్తిస్మం అంటే ఏంటో అర్ధం చేసుకోడానికి, ఆ తర్వాత దాన్ని మనకోసం పొందుకోడానికి ఉద్దేశించబడింది. పరిశుద్ధాత్మ శక్తిని బయలుపరిచే ఒక అద్భుత ప్రయాణానికి ఇది ఆరంభం. ప్రతి విశ్వాసి పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందుకొని ఆ తర్వాత ఆత్మ వరములు పొందుకొనే ప్రయాణం చేయాలి; తద్వారా దేవుని శక్తి ప్రత్యక్షమౌతుంది, యేసు మహిమపరచబడతాడు!

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, ''ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు'' పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ *apcwo.org/give* లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక!

# Free Publications

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling*
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens*
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at apcwo.org/books. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to bookrequest@apcwo.org

*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (apcwo.org/sermons), and many other resources you can use.

# ఒక వారాంతపు స్కూలుకు హాజరు కండి

విశ్వాసుల్ని వారి జీవితంలో, పరిచర్యలో కొన్ని ప్రత్యేకమైన రంగాల్లో శిక్షణనిచ్చి, వారిని సంసిద్ధుల్ని చేయడానికి బెంగళూరులో మేము నడిపించే వారాంతపు స్కూలులు ఉద్దేశించబడ్డాయి. అందరి సౌకర్యార్థం ఇవి ప్రతి శనివారం ఉదయం 9.00 నుండి సాయంత్రం 6.00 గం.ల వరకు జరిపించబడతాయి. ఈ వారాంతపు స్కూలులో చేరి, శిక్షణ పొందడం ద్వారా పరిచర్యకు సంసిద్ధం కావాలనే ఆసక్తి ఉన్న ఆ యా డినామినేషన్ లకు చెందిన సంఘాలలోని విశ్వాసులకు ఇవి తెరచి ఉంచబడ్డాయి. ప్రస్తుతం నడిపించబడుతున్న వారాంతపు స్కూలుల జాబితా ఈ కింద ఇవ్వబడింది.

- ప్రవచన పరిచర్య వారాంతపు స్కూలు
- స్వస్థత, విడుదల పరిచర్య వారాంతపు స్కూలు
- ఆత్మవరములు పరిచర్య వారాంతపు స్కూలు
- ప్రార్థన, విజ్ఞాపన పరిచర్య వారాంతపు స్కూలు
- అంతరంగ పవిత్రత గురించిన వారాంతపు స్కూలు
- జీవనశైలి సువార్తీకరణ గురించిన వారాంతపు స్కూలు
- పని చేస్తున్న దేవుడు గురించిన వారాంతపు స్కూలు
- నగర పరిచర్యలు, సంఘ స్థాపన గురించిన వారాంతపు స్కూలు
- క్రైస్తవ విశ్వాస సిద్ధాంత సమర్థన గురించిన వారాంతపు స్కూలు

వివరాల జాబితా కోసం మా వెబ్ సైట్ apcwo.org/weekendschool లో వెదకండి.

# ఒక క్రైస్తవ నాయకుల సదస్సును ఏర్పాటు చేయండి

క్రైస్తవ పరిచర్యలో నిమగ్నమైన పాస్టర్లు, స్థానిక సంఘ నాయకులు, క్రైస్తవ సంస్థల అధినేతలు, ఇంకా ఇతరులకు ఆల్ పీపుల్స్ చర్చ్ ఆత్మాభిషేకంతో నిండిన శిక్షణను, వనరులను అందిస్తుంది. ఆత్మాభిషేకంతో కూడిన బోధన, ఆత్మ నడిపింపుతో పరిచర్య, వనరుల సమకూర్పు మాత్రమే కాక, సభ్యులతో మా బృందాలు వ్యక్తిగత పరిచయం ఏర్పరచుకొని, చర్చలు సాగిస్తాయి. ఒక్కొక్క క్రైస్తవ నాయకత్వ సదస్సు 2 లేక 3 రోజుల పాటు ఒక నిర్దిష్టమైన అంశంపై జరుపబడతాయి. అందులో పాల్గొనేవారంతా నవీకరించబడి, బలోపేతం చేయబడి, వారి పరిచర్యలో మరింత ప్రభావ సహితంగా, సమర్థవంతంగా పని చేయడానికి సంసిద్ధం చేయబడతారు. ఈ క్రైస్తవ వాయకత్వ సదస్సులు సాధారణంగా ఒక స్థానిక సంఘం, లేక పరిచర్య, ఒక మిషన్స్ సంస్థ, లేక డినామినేషన్ ప్రధాన కార్యాలయం ద్వారా సంఘాలకు, పాస్టర్లకు వారి వారి ప్రాంతాల్లో జరిపించ బడతాయి. దానిని ఏర్పాటు చేసిన సంస్థ ఈ సదస్సు యొక్క ఖర్చులను భరించడం, పాల్గొనేవారిని ఆహ్వానించడం వంటి పనుల్ని చేస్తాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ తన పరిచర్య బృందాన్ని పంపి ఆ క్రైస్తవ నాయకుల సదస్సుకు హాజరైనవారికి అవసరమైన శిక్షణను అందిస్తుంది.

మా బృందాలు సాధారణంగా శిక్షణ నిచ్చే కొన్ని అంశాలు:

- ఉజ్జీవాలు, దేవుని దర్శనాలు, ఆయన కదలికలు
- ఆయన సన్నిధి, మహిమ
- రాజ్య నిర్మాణకులు (దేవుని రాజ్యం, రాజ్య నిర్మాణం)
- చదును ప్రదేశం
- దేవుని గృహం
- అపొస్తలిక, ప్రవచనాత్మక పరిచర్య
- స్వస్థత, విడుదలకైన పరిచర్య
- ఆత్మ వరాలు
- వివాహం, కుటుంబం
- పరిశుద్ధులను బలోపేతం చేయడం, బహిరంగ స్థలాల్లో రూపాంతరీకరణ

మరింత సమాచారం కోసం, క్రైస్తవ నాయకత్వ సదస్సుల ఇతర అంశాల కోసం మా వెబ్ సైట్ apcwo.org/CLC ని దర్శించండి.

క్రైస్తవ నాయకత్వ సదస్సును ఏర్పాటు, దాని గురించిన ప్రణాళిక కోసం మా ఇమెయిల్ contact@apcwo.org కి వ్రాయండి.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2.4,5, హెబ్రీ 2.3,4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్‌సైట్ www.apcwo.org/locations. చూడండి, లేక contact@apcwo.org. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. ''పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము'' అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపో.కా. 10:43).

''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*

# ఆల్ పీపుల్స్ చర్చ్
# బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

మేము అందించే కోర్సులు

సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు
డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు
బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ apcwobiblecollege.org ని దర్శించండి.

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్
థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా)
ద్వారా గుర్తింపు పొందినది

చాలా మంది విశ్వాసులకు ప్రభువైన యేసు క్రీస్తు మనకు ఇవ్వడానికి వచ్చిన పరిశుద్ధాత్మలో బాప్తిసం గురించి తెలియదు. సరైన అవగాహన లేకపోవడం చేత కొంతమంది విశ్వాసులు పరిశుద్ధాత్మ బాప్తిస్మం అంటే ఏదో పెద్ద శబ్దాలు, అరుపులు, వణకడం లాంటి భయం గొలిపే అనుభవాలు అని భావిస్తారు. పరిశుద్ధాత్మ బాప్తిస్మం యొక్క ఉద్దేశం, దాని శక్తిని వారు అర్థం చేసుకోలేరు. దేవుని లేఖనం లోని ఈ చిన్న పుస్తకం పరిశుద్ధాత్మ బాప్తిస్మం అంటే ఏమిటో మనం తెలుసుకోడానికీ, ఆ తరవాత దానిని పొందేలా సహాయం చేయడానికీ ఉద్దేశించబడింది. పరిశుద్ధాత్మ శక్తీ వెల్లడి కావడం కోసం ఒక అద్భుతమైన పయనానికి ఇది ఒక ప్రారంభం. ప్రతి విశ్వాసీ తప్పనిసరిగా పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందడం ద్వారా ఆత్మ వరాల విడుదలకు ఒక సాధనంగా మారాలి. ఆ విధంగా దేవుని శక్తీ ప్రత్యక్షపరచబడి యేసు మహిమపరచ బడతాడు!

ఆశిష్ రాయిచూర్

**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org